క్లుప్తంగా

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



పర్వతగిరి : మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థిని ఎం.అమూల్య జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థినితోపాటు పీడీ స్రవంతి, పీఈటీ మమతలను ప్రిన్సిపాల్ అపర్ణ అభినందించి మాట్లాడారు. విద్యార్థిని రాష్ట్రస్థాయిలోనూ రాణించి పాఠశాల కీర్తిప్రతిష్టలు ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చెన్నారావుపేట : మండలంలోని చెరువు కొమ్ము తండాకు చెందిన కొర్ర హరిసింగ్, వాంకుడోతు రాజ్యలకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ ఎంపీటీసీ, మహిళ విభాగం జిల్లా కార్యదర్శి రమాబాయి రాథోడ్ ఆదివారం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. పేదలను సీఎంఆర్ఎఫ్‌తో ఆదుకుంటున్నట్టు తెలిపారు. హరిసింగ్‌కు రూ.60 వేల, వాంకుడోతు రాజ్యకు రూ.10 వేల చెక్కులు అందించినట్టు చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కొర్ర మోహన్, వార్డు సభ్యులు వస్రాం, బాలు, కృష్ణ, శ్రీను, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ కీర్తిని దశదిశలా చాటాలి



వర్ధన్నపేట : భారత రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ కీర్తిని దశదిశలా చాటాలని రిటైర్డ్ ఎంఈఓ హన్మకొండ సుధాకర్ ఆకాంక్షించారు. డీఎస్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల కుమారస్వామి అధ్యక్షతన పట్టణంలో ఆదివారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి సుధాకర్ హాజరై మాట్లాడారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజల హక్కులను పరిరక్షించేలా అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. 205 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని పార్లమెంట్ ఎదుట ప్రతిష్ఠించాలని, జాతీయ జెండా మీద అంబేడ్కర్ బొమ్మ ఏర్పాటు చేయాలని, కరెన్సీ నోట్లపై అంబేడ్కర్ ఫొటో ముద్రించి గౌరవించాలని ఆకాంక్షించారు. అంబేడ్కర్‌ను విస్మరిస్తే ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు సమ్మయ్య, మునిగాల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ ఎమ్మెల్యేపై పోలీసులకు ఫిర్యాదు



పర్వతగిరి : వెలమ కులస్తులపై అనుచిత వ్యాఖ్యలు చేశాడంటూ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై పద్మనాయక వెలమ సంఘం నాయకులు పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాయకులు ఎన్నమనేని అశోక్‌రావు, దుగ్యాల వసంత్‌రావు, తదితరులు మాట్లాడారు. ఎమ్మెల్యేపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, పోలీస్ శాఖను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఎర్రబెల్లి కిషన్‌రావు, తక్కళ్లపల్లి దేవేందర్‌రావు, గుజ్జ రామారావు, కరిమిళ్ల దుర్గారావు, మశాడి రాజేశ్వరరావు, ఎన్నమనేని వెంకటేశ్వర్‌రావు, సూరినేని విజయ్, తక్కళ్లపల్లి ఉపేందర్, పూర్ణచందర్‌రావు, లక్ష్మణ్‌రావు, యుగేందర్‌రావు, సుధాకర్‌రావు, పురుషోత్తంరావు, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

రాయపర్తి : మండలంలోని మైలారం గ్రామానికి చెందిన మాజీ డీసీసీబీ డైరెక్టర్ చిర్ర ఉప్పలమ్మ మల్లయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా ఆమెను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. అనంతరం మైలారం గ్రామానికి చెందిన బొమ్మినేని సత్తిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని రవీందర్‌రెడ్డి పరామర్శించారు. సత్తిరెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఐరెడ్డి ఎల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొమ్మెర కల్యాణ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిర్ర మల్లయ్య, నాయకులు ఉల్లెంగుల నర్సయ్య, కోల యాకయ్య, శ్రీనాథ్‌రెడ్డి, చిర్ర శ్రీధర్, చెడుపాక యాకయ్య, తాళ్ల మైబురెడ్డి, ఈదులకంటి మహిపాల్‌రెడ్డి, పిడుగు అశోక్, సందీప్, బుచ్చిరెడ్డి, మాదవరెడ్డి, బచ్చలి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

పూజకు హాజరైన అయ్యప్ప స్వాములు, భక్తులు



కళాకారుల ప్రదర్శన



వైభవంగా అయ్యప్ప పల్లివేట

- పట్టణంలో ఉత్సవ విగ్రహంతో ఊరేగింపు
- పుంగవనంలో ఘనంగా పూజలు

నర్సంపేట : పట్టణంలోని శ్రీధర్మశాస్త్రా అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో ఆదివారం పల్లివేట కార్యక్రమం వైభవంగా సాగింది. కేరళలోని శబరిమలై సమీపంలోని పుంగవనంలో నిర్వహించే రీతిలో ఘనంగా పల్లివేట నిర్వహించారు. వెంకటేశ్ శర్మ గురుస్వామి వేద మంత్రోచ్చరణల నడుమ ఆలయంలో గురుస్వాములతో కలిసి పూజలు నిర్వహించారు. మండల పూజా మహోత్సవాల్లో భాగంగా పల్లివేట ఉత్సవ దాతలు గోగుల జయశ్రీ ప్రతాప్‌రెడ్డి, గోగుల లక్ష్మిభార్గవి రాణాప్రతాప్‌రెడ్డి, గోగుల సూర్యప్రతాప్‌రెడ్డి, చంద్రప్రతాప్‌రెడ్డి పుష్పాభిషేకం, పూజలు నిర్వహించారు. స్వామి వారి పల్లకి సేవలో ప్రదక్షిణ చేస్తూ ధ్వజస్తంభం నుంచి పడిమెట్ల మీదుగా స్వామి వారిని తీసుకొచ్చారు. ఉత్సవ విగ్రహాన్ని ఆలయం నుంచి డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి తలపై పెట్టుకుని తీసుకొచ్చి అలంకరించిన ట్రాక్టర్‌లోకి చేర్చారు. డప్పుచప్పుళ్లు, మహిళల కోలాటాల నడుమ ఆలయం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు శోభాయాత్ర కొనసాగింది. మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజని కిషన్ మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పుంగవనం (కుటీరం)లో నిర్వహించిన పల్లివేట ఉత్సవం భక్తులు, మాలధారులను పులకింపజేసింది. అనంతరం అష్టోత్తర పూజలు చేసి హారతి ఇవ్వడంతో పల్లివేట ముగిసింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పైస సురేశ్, కార్యదర్శి చింతల కమలాకర్‌రెడ్డి, మాదారపు చంద్రశేఖరం, శ్రీరాం ఈశ్వరయ్య, శ్రీరాముల శంకరయ్య, దొడ్డ రవీందర్, వంగేటి గోవర్ధన్, చకిలం కృష్ణమూర్తి, పిన్నా రామనాథం, శింగిరికొండ వేణుగోపాల్, భూపతి లక్ష్మినారాయణ, ఇరుకుల్ల వీరలింగం, మిడిదొడ్డి బాబురావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమరెడ్డి, జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, నల్గొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీశ్ షా, తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్పస్వామి విగ్రహాన్ని తీసుకొస్తున్న అర్చకులు, భక్తులు

ఐక్యతే లక్ష్యంగా సదస్సులు నిర్వహించాలి

- సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్

నర్సంపేట : యాదవ కులస్తుల్లో ఐక్యత సాధించడమే లక్ష్యంగా అన్ని గ్రామాల్లో రాజకీయ అవగాహనా సదస్సులు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నీలారపు నరేందర్ కోరారు. పట్టణంలోని యాదవ సంఘం కార్యాలయంలో గొల్లకురుమ యూత్ రాష్ట్ర అధ్యక్షుడు ఆబోతు రాజు అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన నియోజకవర్గ యాదవ ముఖ్యనాయకుల సమావేశానికి నరేందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నియోజకవర్గ స్థాయిలో యాదవులు ఐక్యత చాటాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ స్థాయిలో కమిటీ వేసి ఒకే నినాదంతో ముందుకు సాగాలని సూచించారు. బుధరావుపేట మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్ మాట్లాడుతూ యాదవులు విద్య, ఉద్యోగ, ఉపాధి, ఇతర అన్ని రంగాల్లో రాణించేలా చైతన్యవంతం కావాలని కోరారు. ఖానాపురం సొసైటీ డైరెక్టర్లు ఆబోతు అశోక్, మేకల కుమార్ మాట్లాడుతూ ఐక్యతతోనే ఏదైనా సాధించగలమని చెప్పారు. యాదవ కులస్తులందరినీ ఏకతాటిపైకి తీసుకురావాలని సూచించారు. సమావేశంలో నాయకులు బూస రాజు, ఉడుగుల రాజు, ఆబోతు రాజ్‌కుమార్, నరేశ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నరేందర్

అటెన్షన్ ప్లీజ్



అల్లుకున్న నిర్లక్ష్యం

విద్యుత్ స్తంభాన్ని నిర్లక్ష్యం అల్లుకుందా? అన్నట్టు ఉందన్న వ్యాఖ్యలు వినవస్తున్నాయి. మండల కేంద్రంలోని పోచమ్మ గుడి వద్ద ఉన్న విద్యుత్ స్తంభం నిండుగా బఠాణీతీగ అల్లుకుపోయింది. దీంతో తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. అయినా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోని దుస్థితి నెలకొంది. కళ్లెదుటే కనిపిస్తున్నా పట్టించుకోరా? ప్రమాదాలు జరిగాకనే స్పందిస్తారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. - సంగెం

ప్రశ్నించాల్సిన అధికారి పేరు :
మధుసూదన్, ఏఈ, ట్రాన్స్‌కో
ఫోన్ నంబర్ : 9440811364

క్రీడలతో శారీరక, మానసిక వికాసం



క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న ఫిజికల్ డైరెక్టర్ ఐలయ్య

- ఫిజికల్ డైరెక్టర్ ఐలయ్య

దుగ్గొండి : క్రీడలతో శారీరక, మానసిక వికాసం కలుగుతుందని స్థానిక హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ (పీడీ) ఐలయ్య తెలిపారు. మండల కేంద్రంలో సీఎం కప్ గ్రామస్థాయి పోటీలను ఆదివారం అయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో ఐకమత్యం పెరుగుతుందని చెప్పారు. విద్యార్థులు చదువులకే పరిమితం కాకుండా ఆటపాటల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థి దశలోనే క్రీడలపై ఆసక్తి పెంచుకుని సాధన చేస్తే జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవచ్చని చెప్పారు. విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకుని సాధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో పీఈటీ ఇటికాల దేవేందర్, గ్రామ పంచాయతీ కారోబార్ పోలోజు రాంబాబు, క్రీడాకారులు ఆరెల్లి చందన, జన్నూరి శరత్, ఎల్లబోయిన అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



వర్ధన్నపేట : పట్టణానికి చెందిన నాగెల్లి సురేశ్ అనారోగ్యంతో బాధపడుతుండగా కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల సంస్థ పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం వైద్యం కోసం ఆదివారం ఆర్థికసాయం అందజేశారు. తొలుత సురేశ్‌ను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ కక్కె సారయ్య, నాయకులు సిలువేరు కుమారస్వామి, తోటకూరి రాజమణి, తుమ్మల యాకయ్య, కురిమిళ్ల సంపత్‌రావు, సిలువేరు రాజు, తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో..

వర్ధన్నపేట : పట్టణానికి చెందిన పాలిశెట్టి హైమావతి తండ్రి వలిశెట్టి రఘుపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి హైమావతి స్నేహితులు ఆదివారం రూ.15 వేల సాయం అందజేశారు. తొలుత రఘుపతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో కొండేటి మధు, తుమ్మల శ్రీధర్, గాయాల సుమన్, తోటకూరి శ్రీధర్, గిరిక సురేశ్, చందు అశోక్, ప్రవీణ్, గజ్జల రమేశ్, సుదర్శన్, మైదం రజిత, మాధవి, హసీనా, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న యువకుడి మృతి

రాయపర్తి : మండలంలోని సూర్యతండా పరిధిలోని కొత్తతండాకు చెందిన బానోతు లాక్య (45) చెట్టు కోస్తుండగా గాయాలపాలైన క్రమంలో వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ఎస్సై శ్రవణ్‌కుమార్ కథనం ప్రకారం.. లాక్య శనివారం చెట్టు కొమ్మ కోస్తుండగా ప్రమాదవశాత్తు అది రివర్స్‌లో అతడి ఛాతీకి తగిలింది. గాయాలపాలైన లాక్యను కుటుంబీకులు ఎంజీఎంలో చేర్చగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుడి కుమారుడు వినోద్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రవణ్‌కుమార్ తెలిపారు.

రేపటి నుంచి క్రీడాపోటీలు

చెన్నారావుపేట/సంగెం : రేపటి (మంగళవారం) నుంచి మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తామని చెన్నారావుపేట, సంగెం ఎంపీడీఓలు నల్ల శ్రీవాణి, రవీందర్ ఆదివారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. 10న వాలీబాల్, 11న కబడ్డీ, 12న ఖోఖో, అథ్లెటిక్స్, యోగా పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పతిభ కనబరిచిన వారిని జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. క్రీడాకారులు ఆధార్‌కార్డు, వయస్సు ధృవీకరణ పత్రం తీసుకుని హాజరు కావాలని కోరారు. ఆసక్తి, అర్హత కలిగిన క్రీడాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా భిక్షపతి

దుగ్గొండి : మండల కేంద్రంలో పీఆర్‌టీయూ మండల కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా పోలోజు భిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా వాంకుడోతు వీరన్న ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్‌రెడ్డి వ్యవహరించారు. అనంతరం రవీందర్‌రెడ్డి మాట్లాడారు. మండలంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు పాటుపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు రఘు, సుశీల, అజీజ్‌ఖాన్, సుధాకర్‌రెడ్డి, సుదర్శన్, అహ్మద్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.

నివాళి

రాయపర్తి : మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బొమ్మినేని సత్తిరెడ్డి ఆదివారం మృతి చెందగా ఆయన మృతదేహానికి మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, నాయకులు లేతాకుల రంగారెడ్డి, గబ్బెట యాకయ్య, గూడెల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మెపా మండల అధ్యక్షుడిగా తిరుపతి



దుగ్గొండి : మండలంలోని గిర్నిబావిలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముదిరాజ్ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మండలంలోని నాచినపల్లికి చెందిన ఓరుగంటి తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా జెట్టబోయిన రాజేందర్, ఉపాధ్యక్షులుగా ఓరుగంటి అశోక్, గంగరబోయిన నిరంజన్, సంయుక్త కార్యదర్శులుగా మేక నవీన్, పొన్నం రాజు, కోశాధికారిగా దండు కరుణాకర్, కార్యవర్గ సభ్యులుగా నవీన్, అఖిల్, రమేశ్, కొమురయ్య, రాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కార్యవర్గానికి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ నియామక పత్రాలు అందించి మాట్లాడారు. ముదిరాజ్ కులస్తులు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం అయ్యే దిశగా కమిటీ పని చేయాలని ఆకాంక్షించారు.

పద్మశాలీల సంక్షేమానికి కృషి

నర్సంపేట : పద్మశాలీల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. సర్వాపురంలో నిర్మించిన పద్మశాలి సంఘం భవనాన్ని ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. భవనం ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి రవీందర్‌రావు, పాకాల మహిళా బ్యాంకు చైర్మన్ పెండెం రాజేశ్వరి, మాజీ సర్పంచ్ రజనీ భారతి, ఉమ, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి, వీరస్వామి, శివానంద్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు జ్ఞాపిక అందజేస్తున్న నాయకులు

అభివృద్ధి విస్మరించి విజయోత్సవాలు

- నర్సంపేట మాజీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నల్లబెల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించి విజయోత్సవాలు నిర్వహిస్తోందని బీఆర్ఎస్ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ధ్వజమెత్తారు. మండలంలోని కన్నారావుపేటలోని హార్టికల్చర్ పరిశోధనా కేంద్ర శిలాఫలకాన్ని ఆయన ఆధ్వర్యంలోని బృందం ఆదివారం సందర్శించింది. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యంత ప్రాధాన్యత కలిగిన కన్నారావుపేట హార్టికల్చర్ పరిశోధన కేంద్రం పనులు చేపట్టకుండా కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే మోసపూరిత విధానాలు అవలంభిస్తున్నట్టు తెలిపారు. రైతులకు లబ్ధి చేకూర్చేలా లక్ష్యంతో బీఆర్ఎస్ హయాంలోనే ఎమ్మెల్యేగా తాను హార్టికల్చర్ పరిశోధన కేంద్రం మంజూరు చేయించినట్టు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడచినా హార్టికల్చర్ పరిశోధనా కేంద్రాన్ని మంత్రులు, ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కోసం మంజూరు చేసిన బీటీ రోడ్లను రద్దు చేశారని మండిపడ్డారు. ఎమ్మెల్యే మాధవరెడ్డి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఏం సాధించారని విజయోత్సవాలు జరుపుకుంటున్నారని ప్రశ్నించారు. ఇకనైనా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిశోధన కేంద్రం పనులు చేపట్టేలా చొరవ చూపాలని ఎమ్మెల్యే మాధవరెడ్డిని కోరారు. లేని పక్షంలో రైతులను సమీకరించి నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ బానోత్ హరినాథ్ సింగ్, నాయకులు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, గందె శ్రీనివాస్ గుప్తా, మామిండ్ల మోహన్‌రెడ్డి, ఇట్టి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్‌లు తంగెళ్ల నిర్మల రవీందర్, నూనావత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుదర్శన్‌రెడ్డి

ప్రజాచైతన్యమే పోరాటాల ధ్యేయం

- 'అరుణోదయ' జాతీయ అధ్యక్షుడు కృష్ణ

నర్సంపేట : ప్రజాచైతన్యమే ధ్యేయంగా బ్రాహ్మణ హిందూత్వ భావజాలానికి వ్యతిరేకంగా సాంస్కృతిక ఉద్యమాలు తీవ్రతరం చేయాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జాతీయ అధ్యక్షుడు ఆరెల్లి కృష్ణ కోరారు. పట్టణంలోని పాకాల రోడ్డు నుంచి బస్టాండ్ సెంటర్ మీదుగా వాసవి కల్యాణ మండపం వరకు అరుణోదయ కళాకారులు ఆదివారం భారీ ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు. అనంతరం వాసవి కల్యాణ మండపంలో రాష్ట్ర నాయకుడు బద్దుల పాపన్న అరుణోదయ జెండా ఆవిష్కరించి కౌన్సిల్ ప్రారంభించారు. తదనంతరం అమరులైన కళాకారులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడారు. శ్రమజీవుల నెత్తుటి బొట్టులోనే ప్రపంచ పురోగతి ఉందని అరుణోదయ బలంగా నమ్ముతోందని తెలిపారు. సంపదలే కాకుండా సమస్త కళలూ, సంస్కృతీ శ్రమ నుంచే పుట్టాయని ఎలుగెత్తి చాటిందన్నారు. దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా అరుణోదయ పోరాడుతుందని చెప్పారు. కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు విశ్వనాథ్, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి ప్రతాప్‌రెడ్డి, ఏపీ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్.భీమశంకర్, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సరళ, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబ, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు నున్న అప్పారావు, ఆమర్ల రాజన్న, సిలువేరు ఉప్పలయ్య, సుమన్, మధు, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణ

ఐక్యఉద్యమాలతోనే హక్కుల సాధన

- జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి మధుకర్

పర్వతగిరి : ఉద్యమాలతోనే హక్కులను సాధించుకోగలమని గొర్రెల, మేకల పెంపకందార్ల సంఘం (జీఎంపీఎస్) జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ తెలిపారు. ఈనెల 12న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన ధర్నా కార్యక్రమ కరపత్రాలను ఆదివారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. గొల్ల కురుమలకు గొర్రెలకు బదులు రూ.2 లక్షల చొప్పున నగదు బదిలీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తదనంతరం విస్మరించిందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడచినా గొల్ల కురుమల సమస్యలు పరిష్కరించకుండా, హామీలు నెరవేర్చకుండా మోసపూరిత పాలన సాగిస్తోందని ధ్వజమెత్తారు. ఈనెల 12న ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు చీమల భిక్షపతి, ఆదొండ భిక్షపతి, మల్లికార్జున్, సకినాల వెంకన్న, కత్తుల శ్రీశైలం, మంతుర్తి శ్రీశైలం, మట్ట సతీశ్, మధుగాని బాషా, వీరమల్లు, ముక్కెర సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న మధుకర్, నాయకులు

మున్నూరుకాపు పరపతి సంఘం కమిటీ ఎన్నిక



సంగెం : మండలంలోని కుంటపల్లిలో మున్నూరుకాపు పరపతి సంఘం కమిటీని ఎన్నుకున్నారు. ఎంఆర్ఆర్ గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో కమిటీని సంఘం గౌరవ అధ్యక్షుడు దానం స్వామి ప్రకటించారు. తొలుత రెండేళ్ల లావాదేవీలను నివేదించారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా దానం స్వామి, అధ్యక్షుడిగా మినుముల రాజు, ఉపాధ్యక్షుడిగా రౌతు శివకోటి, ప్రధాన కార్యదర్శిగా ఎనబోతుల గోవర్ధన్, కోశాధికారులుగా రౌతు లక్ష్మినారాయణ, వాసం నరేశ్, సహాయ కార్యదర్శిగా ఎనబోతుల అనిల్, సలహాదార్లుగా రౌతు బుచ్చయ్య, నాగయ్య, ఎనబోతుల రాజేందర్, వాసం వీరస్వామి, కార్యవర్గ సభ్యులుగా రౌతు రవి, రమేశ్, దండు శ్రీధర్, ఎనబోతుల శివకుమార్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా రౌతు రమేశ్ ఎన్నికయ్యారు.

కార్యవర్గం ఎన్నిక



దుగ్గొండి : మండలంలోని వెంకటాపురంలో లక్కమారికాపు సంఘం గ్రామ శాఖ కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఏడాకుల రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎరుకల యుగంధర్, కోశాధికారిగా కదురు శోభన్‌బాబు, సహాయ కార్యదర్శిగా సింగిరెడ్డి రాజు, ఉపాధ్యక్షుడిగా ఊరటి లింగం, డైరెక్టర్లుగా ఏడాకుల లింగారెడ్డి, ముస్కు సంజీవరెడ్డి, ముస్కు రమణారెడ్డి, ఊరటి జయపాల్, కొనకటి రవి, మోహన్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా ఊరటి రామచంద్రు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, యుగంధర్ మాట్లాడారు. లక్కమారికాపు కులస్తుల బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఊరటి రవి, జిల్లా అధ్యక్షుడు ఏడాకుల మల్లారెడ్డి, మండల అధ్యక్షుడు ఆవుల నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.